ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

ఆదివారం | 16 ఫిబ్రవరి, 2025 | పేజీలు : 8





5 లో

గిరిజనులను చైతన్యం చేసిన మహనీయుడు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్

## ఎండుతున్న వరి పొలాలు

### ఎస్ఆర్ఎస్పి నుండి అందని సాగునీరు



**ప్రజాపక్షం/మోతె:** మండలంలో వరి పొలాలు ఎండిపోతున్నాయి. మండల వ్యాప్తంగా ఎస్ఆర్ఎస్పి కాల్వల ద్వారా సాగునీరు వస్తుందని ఆధారపడి రైతులు 4600 ఎకరాల్లో వరి పంటను సాగు చేశా రు. యాసంగి సీజన్‌లో శ్రీరాం సాగర్ ప్రాజెక్టు నుండి సాగునీరు విడుదల కాకపోవడంతో పొట్టదశకు వచ్చిన వరి పొలాలు ఎండిపోతున్నాయి. చెరువులు, కుంటలు ఎండిపోయి భూగర్భజలాలు అడుగంటాయి. మండలంలోని కొన్ని గ్రామాల్లో వందల ఎకరాలు ఎండిపోతున్నాయి. ఒక్క ఎకరం వరి సాగుకు ఇప్పటికై రైతన్నలు రూ. 25 నుండి 30వేల వరకు ఖర్చు చేయగా వరి పొలాలు ఎండిపోతే తమకు ఆత్మహత్యలే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేస్తునారు. మండలంలో ఇదే పరిస్థితి పక్షం రోజులు కొనసాగితే వేలాది ఎకరాల వరి పొలం ఎండిపోవాల్సిందే. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించిశ్రీరాంసాగర్ ప్రాజెక్టు ద్వారా నీటిని విడుదల చేసి చెరువులు, కుంటలు నింపితే భూగర్భజలాలు పెరిగి వరిపొలాలు ఎండిపోకుండా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు.




ఘనంగా ధర్మ భిక్షంగౌడ్ జయంతి

## సాయుధ పోరాట యోధుడు ధర్మభిక్షం

పల్లా నర్సింహారెడ్డి

వివరాలు మెయిన్‌లో...

# ప్రజల నీళ్ల సమస్య ప్రభుత్వ అధికారులకు పట్టదా...

### నీటి కోసం తౌక్లాపూర్ గ్రామ పెద్దమ్మ కాలనీ మహిళల ఆవేదన... అధికారులకు విన్నవించినా ప్రయోజనం శూన్యం..



**ప్రజాపక్షం/డిండి:** డిండి మండలంలోని తౌక్లాపూర్ గ్రామంలోని పెద్దమ్మ కాలనీలో 50 ఇండ్లకు మంచి నీరు లేక ఆ కాలనీ ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. అధికారులకు నిన్నవి ంచి నెల రోజులు కావస్తున్నా ఎలాంటి ప్రత్యామ్నయం చేయలేదని శనివారం పెద్దమ్మ కాలనీ మహిళలు ఖాళీ బిందెలె చేతబట్టి నిరసన తెలిపారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి సమస్య తీసుకుపోయినా నేనేం చేయాలి అని మోటార్ బాగుచేయడానికి నా వద్ద డబ్బులేదని తెలిపారు. తప్ప పరిష్కారం చూపలేదని అన్నారు. ఎంపిడివో దృష్టికి సమస్యను తీసుకువెళితే పంచాయతీ సెక్రటరీతో మాట్లాడతానని అన్నారే తప్ప ఇప్పటి సమస్య పరిష్కారం కాలేదని ఇంత వరకు మంచి నీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, ఎంతకని ఫిల్టర్ నీరు కొనాలని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే అధికారులు సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సైదమ్మ, రేణమ్మ, లక్ష్మీ బాయి, హరిత, సఫియా, వెంకటమ్మ, మైముదా, జానీ, అనుష, యశోద, బాలమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ‘మనఊరు-మన బడి’ పనుల బిల్లులు రాలే...




### ఇబ్బందులు పడుతున్న తాజా మాజీ సర్పంచ్‌లు, విద్యా కమిటి చైర్మన్‌లు

**ప్రజాపక్షం/డిండి :** రాష్ట్రంలో గత ప్రభుత్వంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలని మన ఊరు మన బడి పథకంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలలలో అదనపు గదులు, రిపేర్ పనులు, మౌలిక సదుపాయాలు విద్యార్థులకు కల్పించేందుకు విద్యా కమిటి చైర్మన్‌లు, స్థానిక సర్పంచ్‌లు పనులు పూర్తి చేసి గత ప్రభుత్వంలో స్థానిక శాసన సభ్యులు ప్రారంభించారు. ప్రభుత్వం మారిన ఇప్పటికి తమ బిల్లులు రాక పోరవడంతో వడ్డీలకు అప్పులు తెచ్చి పనులు చేసి ఇప్పుడు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నామని పనులు చేసిన వారు ఆందోళన చెందుతున్నారు. సిఎం రేవంత్‌రెడ్డి , కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దమనుసుతో ఆలోచించి పెండింగ్ బిల్లులు తక్షనమే చెల్లించి తమను ఆదుకోవాలని తాజా మాజీ సర్పంచ్‌లు , విద్యా కమిటీ చైర్మన్‌లు కోరారుతున్నారు. వీలైనంత త్వరలోనే బిల్లులు చెల్లించాలి... తౌక్లాపూర్ ప్రాథమిక పాఠశాలలో 2023 మార్చిలో మన ఊరు మన బడి పనులు ప్రారంభించి, పనులు పూర్తి చేసి అక్టోబర్ 7,2023 గత బిఆర్ఎస్ ప్రభుత్వంలోనే అప్పటి ఎంఎల్ఏ రవీంద్రకుమార్ పాఠశాలను ప్రారంభించారని దాదాపు ఇప్పటికి రూ. 25లక్షల వరకు బిల్లులు తమకు రావాలని బిల్లులు రాకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని వీలైనంత త్వరగా బిల్లులు చెల్లించి ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు. తౌక్లాపూర్ తాజా మాజీ సర్పంచ్ వంకేశ్వరం అలివేలు వెంకటయ్య, ఎస్ఎంసి చైర్మన్ జక్కుల రమేష్. తదితరులు తెలిపారు.

## భక్తుల కల్పవల్లి దురాజ్‌పల్లి

### నేటి నుండి శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాతర ప్రారంభం

ప్రజాపక్షం/సూర్యాపేట



ఎటు చూసినా... ఇసకేస్తే రాలనంతగా జనం. లింగో.. ఓ లింగా అంటూ.. మిన్నుముట్టేలా అశేషభక్త జనవళి పొలికేకలు. డప్పు వాయిద్యాలు, నృత్యాలు, అనందతాండవాలు, కేరింతలు, పూనకాలు, గజ్జెల చప్పుళ్ళతో సూర్యాపేట జిల్లా దురాజ్‌పల్లి లింగమంతులస్వామి (పెద్దగట్టు) జాతర పరిసర ప్రాంతాలన్ని ప్రతిధ్వనిస్తాయి. నేల ఈనిందా... ఆకాశం దద్దరిల్లిందా.. అన్న మాటలను స్ఫూర్తింపజేస్తాయి. భక్తులతో భక్తులతో కిటకిటలాడుతూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, లారీలు, ఆటోలు, మినీ వ్యాన్లు, జీపులు, కార్లు, టాటాసుమోలు, ఆర్‌టిసి బస్సులు చీలమదండులా దురాజ్‌పల్లి పెద్దగట్టుకు బాటపడుతున్నాయి. జాతరో... జాతర అంటూ హోరెత్తుతోన్న పాటలతో జనప్రభంజనం ఉప్పొంగే జనసంద్రమవుతుంది.

వివరాలు మెయిన్‌లో...

## కులగణనలో పద్మశాలీలను తక్కువ చూపడం సరికాదు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వేలో వెల్లడించిన నివేదికలో పద్మశాలీల జనాభాను తక్కువగా చూపించారని బీసీ జేఏసీ కన్వీనర్ మారం శ్రీనివాస్ అన్నారు. శనివారం పట్టణంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పద్మశాలీలు గత 13 సంవత్సరాల క్రితమే 12శాతం ఉన్నారని, ఇప్పుడు 15లక్షల నుంచి 16లక్షలు ఉండాల్సి ఉండగా పద్మశాలీలను తక్కువ చేసి చూపించారని, ప్రభుత్వం తిరిగి సర్వే నిర్వహిస్తున్నందున పద్మశాలీల జనాభాను నిస్పక్షపాతంగా వెల్లడించాలన్నారు. కార్యక్రమంలో నల్ల శ్రీనివాస్, విశ్వకుమార్, గజ్జి వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీఅష్టలక్ష్మీ ఆలయ వార్షికోత్సవం




ప్రజాపక్షం/మిర్యాలగూడ: రైల్వే కాలనీ శ్రీసాయిదత్త ఆశ్రమ ఆవరణలోని శ్రీఅష్టలక్ష్మి మందిరం 11వ వార్షికోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజామున అభిషేకం అనంతరం శ్రీఆదిలక్ష్మి నారాయణుల కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. ఆలయ అర్చకులు అజయ్‌పాఠక్, అజయ్ త్రిపాఠిల ఆధ్వర్యంలో కల్యాణ వేడుకలను కన్నుల పండుగా నిర్వహించారు. భక్తులకు ప్రసాదాలు పంపిణి చేశారు. మహిళా భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం పోశారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు గుండా శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు ప్రతాప్, ప్రధాన కార్యదర్శి నరేందర్, కోశాధికారి మట్టయ్య, జానకిరాముడు, విక్రమ్, వాసు, అంజిబాబు, రవి, పద్మ, భాగ్యలక్ష్మి , శారదా, కల్యాణి, పాల్గొన్నారు.

## పెరిగిన వేతన బకాయిలు వెంటనే ఇవ్వాలి



ప్రజాపక్షం/మిర్యాలగూడ: పెరిగిన వేతన బకాయిలను వెంటనే ఇవ్వాలని మున్సిపల్ కార్మికులు శనివారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డికి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా నాయకుడు తిరుపతి రామ్మూర్తి మాట్లాడుతూ 2021లో కార్మికులకు వేతనం పెంచిందని తెలిపారు. అప్పటి నుంచి జూన్ 2023 వరకు పెంచిన వేతనం ఇవ్వలేదని వెంటనే వేతనం అందించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మున్సిపల్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల సంఘం నాయకులు సీహెచ్.వెంకటేశ్వర్లు, నాగరాజు, రవీందర్, విజయలక్ష్మి , సుశీల, కోటయ్య, రాధా, సరోజ, లక్ష్మమ్మ, కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కృత్యాధార బోధనతో స్వీయ జ్ఞానం



ప్రజాపక్షం/ నల్లగొండ టౌన్:విద్యార్థులకు కృత్యాధార బోధనతో స్వీయ జ్ఞానం అలవడుతుందని నాగార్జున ప్రభుత్వ కళాశాల జంతుశాస్త్ర విభాగం అధ్యక్షులు డాక్టర్ జ్యోత్స్న అన్నారు. శనివారం కళాశాల జంతుశాస్త్ర విభాగం పి. జి విద్యార్థులు సముద్రయానం, మత్స్యకార వృత్తిపైన కార్యశాల నిర్వహించారు. ప్రాచీన కాలం, బ్రిటిష్ కాలం, ఆధునిక సాంకేతిక యుగాల వారిగా షిప్పింగ్, ఫిషరీస్ నమూనాలు తయారుచేసి ప్రదర్శించారు. ప్రాచీనకాలంలో వాడిన చిన్న పడవలు, పుట్టి, తెరచాపలు, నౌకలు, పెద్ద ఓడలు, స్టీమర్లు, టైటానిక్ ఓడల నమూనాలు తయా రు చేశారు. వీటితోపాటు విద్యార్థులు తయారుచేసిన జలాంతర్గాములు, యుద్ధనౌకలు ఆకట్టుకున్నాయి. మత్స్యకారులు వాడే చేపలను పట్టే వివిధ రకాల వలలను కూడా తయారుచేసి ప్రదర్శించారు. గాలాలు, ఎరలు, వానపాములను వినియోగించి చేపలు ఎలాపడుతారో సందర్శకులకు వివరించారు. పారిశ్రామికంగా వాడే జంబో వలల నమూనాలు కూడా తయారు చేశారు. ఇవన్నీ లో కాస్టనో కాస్ట్ తో తయారుచేయడం అభినందనీయమని వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాస్ జంతుశాస్త్ర విభాగాన్ని అభినందించారు. విద్యార్థుల కార్యశాలను సందర్శించినవారిలో అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ పరంగి రవి కుమార్, తెలుగుశాఖ అధ్యక్షులు డాక్టర్ వెల్దండి శ్రీధర్, సిఓఇ. బి. నాగరాజు, అధ్యాపకులు డాక్టర్ ప్రసన్నకుమార్, వేణు, డాక్టర్ భాగ్యలక్ష్మి, మహేశ్వరీ, సరిత, వెంకట్ విద్యార్థులు సిద్దు, సృజన్, నవ్య, సఫియా ఫిర్దోస్, బుశ్రా, అశ్విని, ప్రణయ్, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దళితులపై జరిగిన దాడి అమానుషం




ప్రజాపక్షం/ మిర్యాలగూడ: దళితులపై జరిగిన దాడి అమానుషమని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు వల్లంపట్ల వెంకన్న ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి స్వరాష్ట్రం గుజరాత్‌లో రామమందిరంలోకి వెళ్లి దళితులపై అగ్రవర్ణాల వారు దాడి చేయడాన్ని ఆయన ఖండించారు. శనివారం ఆయన పట్టణంలో మాట్లాడుతూ శాస్త్ర,సాంకేతిక రంగంలో దేశం ఎంతో అభివృద్ధి చెందుతున్న ఈ తరుణంలో దళితులపై దాడులు జరగడం సిగ్గుచేటన్నారు. దాడుల నివారణకు ఎన్ని చట్టాలు ఉన్నా కాగితాలకే పరిమితం అవుతున్నాయని ఆరోపించారు. తమిళనాడులో కూడా ఇలాంటి ఘటన జరిగిందన్నారు. దళిత కుటుంబానికి చెందిన ఓ వ్యక్తి బుల్లెట్ బైక్ డ్రైవింగ్ చేశారని ఆక్రోశంతో ఒక వర్గానికి చెందిన వారు ఆ దళిత వ్యక్తి రెండు చేతులు నరికివేశారని, ఇది సభ్య సమాజం సిగ్గుపడే విషయమన్నారు. ఇలాంటి ఘటనలను ప్రతి ఒక్కరు ముక్తకంఠంతో ఖండించాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా పాలక ప్రభుత్వాలు పటిష్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. దాడికి పాల్పడిన వారికి కఠిన శిక్షలు అమలు చేయాలన్నారు. ఆయన వెంట పాల్వాయి సుందర్, కొండేటి అశోక్‌లు ఉన్నారు.

## సంత్ సేవాలాల్ చూపిన మార్గం నిత్యం అనుసరణీయం

### మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: బంజారుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం నిత్యం అనుసరణీయమని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు అన్నారు. శనివారం సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా ఆయన పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో ఆయన పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. ప్రతి ఒక్కరు సేవాలాల్ జీవితాన్ని ఆదర్శంగా తీసుకోని నడుచుకోవాలన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గిరిజనులను అన్ని విధాలుగా ఆదుకోవడం జరిగిందన్నారు. గిరిజనతండాలను గ్రామపంచాయతీలుగా చేసి అభివృద్ధి చేసిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. పట్టణ నడిబొడ్డు రూ.1.20కోట్లతో సంత్ సేవాలాల్ భవనాన్ని కూడా ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో చిట్టిబాబునాయక్, హాతీరాంనాయక్, కుర్ర సేవ్యానాయక్, లలిత, శంకర్‌నాయక్, శ్రీను, వినోద్ నాయక్, రాందాస్, సాక్రం, సైదా,షోయబ్, లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రామాపురం చెక్‌పోస్టును తనిఖీ



ప్రజాపక్షం/కోదాడరూరల్: తెలంగాణ ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన రామాపురం క్రాస్ రోడ్డు వద్ద పశుసంవర్ధక, పశువైద్య శాఖ పోలీస్ శాఖ వారి సంయుక్త చెక్‌పోస్టును చెక్‌పోస్టు సూపర్‌వైజర్, ప్రాంతీయ పశువైద్యశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పెంటయ్య శనివారం పరిశీలించారు. 8 కోళ్ల వాహనాలు, 17000 కోడి పిల్లలు ఆంధ్ర నుండి తెలంగాణకు రాకుండా వెనక్కి పంపించిన చెక్ పోస్టు టీంను అభినందించారు. తెలంగాణలోకి బర్డ్‌ఫ్లూ వ్యాధి సోకకుండా పశుసంవర్ధకశాఖ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు ఆంధ్ర నుండి తెలంగాణకు కోళ్ల వాహనాలను అనుమతించవద్దని అన్నారు. జిల్లాలో కోళ్ల సంరక్షణకు ఎప్పటికప్పుడు కోళ్ల యాజమానులతో మాట్లాడుతూ వ్యాధి సోకకుండా ముందస్తు సూచనలు చేస్తూ జిల్లా అధికారులు నిరంతర జిల్లా అంతటా పర్యవేక్షిస్తున్నారని, ప్రజలు పౌల్ట్రీ యాజమానులు ఎవ్వరు బర్డ్‌ఫ్లూ పై ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఆయన వెంట అనంతగిరి పశువైద్యాధికారి సురేందర్, కట్టకొమ్ముగూడెం పశువైద్యాధికారి శ్రీనివాస్, శరత్, పవన్ తదితరులున్నారు.

## గొప్ప నాయకుడు ధర్మ భిక్షం



ప్రజాపక్షం/ నల్లగొండ : పేద ప్రజల సమస్యల పరిష్కారం కొరకు జీవితాంతం పోరాడిన గొప్ప నాయకుడు బొమ్మగాని ధర్మభిక్షం అని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి లోడింగ్ శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం బొమ్మగాని ధర్మబిక్షం 103వ జయంతి సందర్భంగా మగ్దూమ్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మబిక్షం కమ్యూనిస్టు నాయకునిగా, గీత పని వారల సంఘం వ్యవస్థాపక నాయకునిగా, శాసన సభ్యునిగా, పార్లమెంట్ సభ్యునిగా ప్రజలకు అనేక రకాలుగా సేవలు అందించడం జరిగిందన్నారు. గీత పని వారల సంఘం జిల్లా అధ్యక్షులు పబ్బు వీరస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వద్ద 2022 నుండి పెండింగ్ లో ఉన్న చనిపోయిన, వికలాంగులైన గీత కార్మికులకు ఎక్స్ గ్రేషియోలను విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వీ .లెనిన్, జి పండరి, అక్కలయ్య, కోటేష్ దుర్గయ్య, సైదులు పాల్గొన్నారు.

## గుడిపల్లిలో స్వపరిపాలన



ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి:జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గుడిపల్లి నందు శనివారం స్వపరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిది.ఈ కార్యక్రమంలో ప్రధానోపా ధ్యాయులుగా కే చందన సిఎంగా నాగ సిరి,డిప్యూటీ సిఎంగా బి వెంకటేశ్వర్లు,చీఫ్ సెక్రటరీగా బిస్ స్పందన ఎడ్యుకేషన్ మినిస్టర్ గా కె శృతి,ఆర్జేడిగా వై శ్రీవాణి,కలెక్టర్ గా వై సుచరిత,డిప్యూటీ కలెక్టర్ గా ఎన్ అస్మిత, ఎంపిగా ఆర్ వంశీ, ఎమ్మెల్యేగా జి చరణ్ తేజ్ ,డీఈఓగా బి శివాని,జెడ్పిటిసిగా ఎస్ శివాజీ,ఎంఆర్‌ఓగా సిహెచ్ విజిత పాల్గొన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సముద్రాల సీనయ్య ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## చేవెళ్ల ఎస్‌సి, ఎస్‌టి డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలి



ప్రజాపక్షం/ మిర్యాలగూడ: దళితుల అభివృద్ధి కోసం ప్రకటించిన చేవేళ్ల ఎస్సీ, ఎస్టీ డిక్లరేషన్‌ను వెంటనే అమలు చేయాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుడు నాగార్జున డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి చేయాన్నారు. ఎస్సీల రిజర్వేషన్లు 18శాతంకు పెంచుతామన్న వాగ్ధానం అమలు చేయడం లేదని అన్నారు. ఏబీసీడీ వర్గీకరణను స్వాగతిస్తున్నామన్నారు. దళిత కుటుంబాలకు ప్రభుత్వం ఇంటి స్థలం, ఇండ్లు నిర్మించి ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో పాదూరి శశిధర్‌రెడ్డి, కోడిరెక్క రాధిక, కోడిరెక్క మల్లయ్య, దేవయ్య, పాల్గొన్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధికారిగా చల్లా లక్ష్మీకాంత్



ప్రజాపక్షం/సూర్యాపేటటౌన్: జిల్లా ఆర్యవైశ్య మహాసభ కోశాధి కారిగా జిల్లా కేంద్రానికి చెందిన సమాజ సేవకులు, ప్రముఖ వ్యాపారవేత్త చల్లా లక్ష్మీకాంత్ ఎన్నికయ్యారు. శనివారం సంఘం జిల్లా అధ్యక్షులు వెంపటి వెంకటేశ్వర్ రావు నియామకపత్రం అందజేశారు. నూతనంగా నియామకైన లక్ష్మీ కాంత్‌ను పలువురు పట్టణ ప్రముఖులు, స్నేహితులు శుభాకాంక్షలు తెలిపారు.

# అపోహలకు గురికావొద్దు : జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి





**ప్రజాపక్షం/పెద్దఅడిశర్లపల్లి :** అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్లలో మృతి చెందిన కోళ్లను వేసిన సంఘటన పట్ల ప్రజలు ఎవరు అపోహలకు గురికావద్దని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి కోరారు. సమస్య తమ దృష్టికి వచ్చిన వెంటనే ఇరిగేషన్, పోలీస్, రెవెన్యూ, వెట ర్నరీ, జలమండలి తరపున మల్టీ డిసిప్లీనరీ టీంను ఏర్పాటు చేశామని, వీరితోపాటు, మూ డవ పార్టీకి చెందిన లూసిడ్ కంపెనీకి నీటి శాంపిళ్లను పంపించినట్లు తెలిపారు. ప్రాథమిక విచారణ ప్రకారం అక్కంపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌కు 9 కిలోమీటర్ల దూరంలో ఉన్న లింకు కెనాల్ లో చనిపోయిన కోళ్లను పడేసినట్లు తమ దృష్టికి వచ్చిందని, అయితే కోళ్ల మృత దేహాలు, మృతకణాలు అన్నీ కెనాల్ ఒడ్డుకు కొట్టుకువచ్చినట్లు ఆమె తెలిపారు. శని వారం ఎఎస్‌పి మౌనిక, దేవరకొండ ఆర్‌డిఒ రమణారెడ్డి, జలమండలి, పోలీస్,రెవెన్యూ ,ఇరిగేషన్ ,వెటర్నరీ అధికారులతో కలిసి అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ పిఏపల్లి మండలం అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో చనిపోయిన కోళ్లు వేశారని సమాచారం వచ్చిన వెంటనే ఇరిగేషన్, రెవెన్యూ ,పోలీస్, వెటర్నరీ, జలమండలి తరపున సమగ్ర విచారణ జరిపించామని, తమ విచారణలో 9 కిలోమీటర్ల దూరంలో నివసిస్తున్న ఒక పౌల్ట్రీ ఫార్మ్ యజమాని చనిపోయిన 45 కోళ్లను లింకు కెనాల్లో విసిరేశారని, ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎఎస్పి అతనిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపి ఎఫ్ ఐ ఆర్ కూడా నమోదు చేశారని, రెవెన్యూ శాఖ తరఫున పబ్లిక్ న్యూసెన్స్ కింద, 133 సెక్షన్ ప్రకారం చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇప్పటివరకు తమ కందిన సమాచారం మేరకు నీరు ఎలాంటి కలుషితం కాలేదని, నీటి ప్రవాహంలో ఎలాంటి మృత కళేబరాలు లేవని, అయినప్పటికీ భూపాల్ లోని ల్యాబ్ కు కూడా నీటి శాం పిల్లను పంపిస్తున్నామని, రానున్న 10,15 రోజులు ఈ విషయాన్ని ప్రత్యేకంగా పర్యవేక్షి స్తామని తెలిపారు. ప్రజలు ఎవరు అపోహలకు గురి కావద్దని పునరుద్ఘాటించారు. అక్కంపల్లి బ్యా లెన్సింగ్ రిజర్వాయర్ నుండి మూడు స్థాయిల్లో తాగునీటినీ ఫిల్టర్ చేసిన తర్వాత మాత్రమే వదలడం జరుగుతుందని, అలాగే ఫిల్టర్ చేసిన నీరు 20 రోజుల నిలువ ఉంటుందని, నీటి సరఫరా లో ఎలాంటి ఇబ్బంది లేదని చెప్పారు. అక్కంపల్లి బాలెన్సింగ్ రిజర్వాయర్లో కోడి మృతదేహాలు వేసిన వట్టిపట్ల చర్య దుస్సాహస చర్య అని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో ఇరిగేషన్ డి ఈ నాగయ్య, వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ మహేందర్ రెడ్డి, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ జలమండలి అధికారులు, తదితరులు ఉన్నారు.

# బిఆర్‌ఎస్‌ని బలోపేతం చేద్దాం

## కాంగ్రెస్‌ని వీడి బిఆర్‌ఎస్‌లో చేరిన మాజీ కౌన్సిలర్ అల్వాల అపర్ణ వెంకట్



**ప్రజాపక్షం/కోదాడ:** బిఆర్‌ఎస్ పార్టీని వీడి న నేతలంతా తిరిగి సొంతగూటికి రావా లని, కలిసి కట్టుగా పనిచేసి బిఆర్‌ఎస్ పా ర్టీని బలోపేతం చేద్దా మని మాజీ ఎంఎల్‌ఎ బొల్లం మల్లయ్యయాదవ్ అన్నారు. శని వారం కోదాడ పట్టణంలోని దుర్గాపురంలోని బొల్లం మల్లయ్య యాదవ్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డు కౌన్సిలర్ అల్వాల అపర్ణ వెంకట్ కు గులాబీ కండువా కప్పి బిఆర్‌ఎస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఆయన మాట్లాడుతూ గెలిచిన ఓడిన నిత్యం అం దుబాటులో ఉండే నాయకుడిని అని, నన్ను పొగొట్టుకున్నందుకు ప్రజలందరు బాధపడుతున్నారని,రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు మళ్లీ ఎప్పుడు ఎన్నికలు వస్తాయా అంటూ ఆత్రుతతో ఎదురుచూస్తున్నా రని, పార్టీని వీడినవారంతా మళ్లి సొంతగూటిలోకి చేరేందుకు సిద్ధమవుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయ కులు షేక్ నయీం, మామిడి రామారావు, కందుల చంద్రశేఖర్, కర్ల సుందర్‌బాబు, ఇమ్రాన్‌ఖాన్, సంగిశెట్టి గోపాల్, రామకృష్ణ, దొంగరి శ్రీను, అభిదర్‌నాయుడు, వెంకటనారాయణ, హుస్సేన్, తిరపయ్య, మణికంఠ తదితరులు పాల్గొన్నారు.

# బిక్కేరు వాగును సందర్శించిన ఎంఎల్‌ఎ బీర్ల అయిలయ్య



**ప్రజాపక్షం/గుండాల :** గుండాల మండలం నుండి మోత్కుర్ మీదుగా ఆత్మకూరు మండల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశానికి వెళుతున్న సందర్భంగా గందమల్ల నుండి విడుదల అయిన గోదావరి జలాలు బిక్కేరు వాగును రైతులు ఆనందంతో తిలకిస్తున్నారు. ఆ తరుణంలో శనివారం అటుగా వెళుతున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్య రైతులను చూసి ఆగి వారితో మాట్లాడారు. దీంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం వచ్చాక మూడు సార్లు వాగు ద్వారా పంట పొలాలు గ్రామాలలోని చెరువులు నీటితో నిండిపోయాయని అందుకు సహకరించిన ఎంఎల్‌ఏ బీర్ల అయిలయ్యకు, ఎంఎల్‌ఏ మందుల సామేల్‌కు రైతులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం



**ప్రజాపక్షం/మునగాల:** ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో ఆటో కార్మికుల కు సంవత్సరానికి 12వేల రూపాయలు చెల్లించాలని, వారికి వేల్ఫేర్ బోర్డును ఏర్పాటు చేసి సమస్యలు పరిష్కరించాలని సిపిఐ జిల్లా నాయకులు సిహెచ్ సీతరాం, సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బచ్చలకూర స్వరాజ్యం లు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో తెలంగాణ పబ్లిక్ అండ్ ప్రైవేట్ వర్కర్స్ పెడరేషన్ జెఎసి సంఘాల పిలుపు మేరకు ఆటో వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ విధానాల ఫలితంగా ఆదాయాలు తగ్గితే నేటి ప్రభుత్వం తీసుకున్న చర్యల మూలంగా ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయారని, ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల ఆటో డ్రైవర్లు ఉపాధిని పూర్తిగా కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రకటించిన విధంగా సంవత్సరానికి 12వేలు ఇవ్వాలని, ఆటో కార్మికులకు వేల్పేరు బోర్డు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నాయకులు షేక్ జానిమియా, కృష్ణ, నారాయణ, ఎం.కరుణాకర్, శ్రీను, దానియేలు, శివ, రాంబాబు, లింగయ్య, జనార్ధన్‌రెడ్డి, గోపి, సతీష్, లాల్, రఫీ, లింగరాజు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

# మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

## చింతలపాలెం ఎస్‌ఐ అంతిరెడ్డి



**ప్రజాపక్షం/చింతల పా లెం:** విద్యార్థులు చిన్న నాటి నుండే మత్తు పదా ర్థాలకు దూరంగా ఉండా లని, డ్రగ్స్, గంజాయి లాంటి మహమ్మారిని వెం టనే పారద్రోలాలని చింతలపాలెం ఎస్‌ఐ అంతిరెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలోని దొండపాడు గ్రామంలోని జువారి సిమెంట్ విష్ణు విద్యానికేతన్ పాఠశాలలో సైబర్ నేరాలు, గంజాయి, డ్రగ్స్ మత్తు పదార్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఎస్‌ఐ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోని విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని, ఎవరైనా బ్యాంకు ఖాతా, ఎటిఎం, ఓటిపి వివరాలు ఇతరులకు చెప్పవద్దని, ఏదైనా ఇబ్బందులకు గురిచేస్తే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలన్నారు. అనంతరం పోలీస్ కళాజాత వరకు సాంస్కృతిక, పాటలతో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ సంగీత, జువారి సిమెంట్ మెనేజ్‌మెంట్ అధికారులు, అకౌంట్స్ డిపార్టెమెంట్ రామ్మూర్తి, కానిస్టేబుల్ వెంకన్న, యల్లయ్య, గోపయ్య, కృష్ణచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# చిట్యాలలో కవితకు ఘన స్వాగతం



**ప్రజాపక్షం/చిట్యాల :** తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితకు నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటి కేంద్రంలో శనివారం రోజున బిఆర్ ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన బిసి కులగణనపై ఏర్పాటు చేసిన రౌండ్ టేండ్ సమావేశానికి హాజరయ్యేందుకు శనివారం హైదరాబాద్ నుండి బయలు దేరిన ఆమెను చిట్యాలలోని కనక దుర్గ సెంటర్‌లో నకిరేకల్ మాజీ శాసనసభ్యులు చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో బిఆర్‌ఎస్ నాయకులు కాసేపు ఆపారు. ఈ సందర్భంగా ఆమెకు నాయకులు శాలువాలతో సన్మానం చేశారు. బిసి సంఘ నాయకులు ఆమెకు గొర్రెపిల్లను బహుకరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కొలను సునితవెంకటేశం, మార్కెట్ కమిటి మాజీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి, బిఆర్‌ఎస్ పట్టణ శాఖ అధ్యక్షులు పొన్నం లక్ష్మ య్య, నాయకులు లొడంగి గోవర్ధన్, మెండె సైదులు, ఆగు అశోక్ తదితరులు పాల్గొన్నారు.


# వ్యక్తిగత పంచాయితీలను రాజకీయాలకు వాడుకోవడం దురదృష్టకరం

## కొరిమి ఓంకారం

**ప్రజాపక్షం/చండూరు:** వ్యక్తిగత పంచాయతీలను రాజకీయాలకు వాడు కోవడం దురదృష్టకరం అని చండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం అన్నారు. శనివారం ఆయన చండూరులో మాట్లాడుతూ ఒక సాధా రణ ఆటోమొబైల్ షాపు నడిపించుకునే చిట్టిప్రోలు మహేష్ అనే వ్యక్తిపై దౌర్జన్యంగా దుర్భాషలాడి విచక్షణ రహితంగా కొట్టి చంపుతానని బెదిరించి భయభ్రాంతులకు గురిచేసినట్లు తెలిపారు. ఈ విషయంలో చండూరు పట్టణా నికి చెందిన బిఆర్ ఎస్ నాయకుడు అన్నెపర్తి శేఖర్‌పై బాధితుతు మహేష్ పోలీసులకు ఫిర్యాదు చేసిన విషయంలో పోలీసులు శేఖర్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలిస్తే అ విషయంపై మునుగోడు మాజీ ఎంఎల్‌ఎ కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి పోలీసులను అభినందించకుండ రాజకీయ కోణంలో ఎం ఎల్‌ఎ కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డిని ఆపాధిస్తూ నిందించడం దురదుష్టక రమన్నారు. బిఆర్‌ఎస్ నాయకులు అమాయక ప్రజలపై దౌర్జన్యాలు చేస్తే పోలీ సులు చూస్తూ ఊరుకోవాల అని ప్రశ్నించారు. పదవి ఉన్న లేకున్న పేద ప్రజ ల అభ్యన్నతి కోసం పాడుపడిన నాయకులు రాజగోపాల్ రెడ్డి అన్నారు. ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే కోమటిరెడ్డి అభిమాలను చూస్తూఊరుకోరని బిఆర్‌ఎస్ నాయకులను హెచ్చరించారు. ఈ సమావేశంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఎండి సుజాఉద్దీన్ , గుండ్రపల్లి మాజీ సర్పంచ్ భూతరాజు ఆంజనేయులు , కాంగ్రేస్ మండల పార్టీ నాయకుడు కడారి లక్ష్మ ణ్ పాల్గొన్నారు.



# విద్యారంగాన్ని విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం




**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** విద్యా రంగాన్ని కేంద్రంలోని భాజపా ప్రభు త్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరిస్తున్నాయని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు రమావత్ లక్ష్మ ణ్‌నాయక్ అన్నారు. శని వారం మండల కేం ద్రంలో యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు బక్క శ్రీనివాస్‌చారి చేతుల మీదుగా ఈనెల 19, 20 తేదిలలో నల్గొండ జిల్లా కేంద్రంలో జరిగే జిల్లా మహాసభల గోడ పోస్టర్‌ను ఆవిష్కరణ చేశారు. విద్యను కార్పొరేట్ శక్తులకు అప్పగి ంచేందుకు భాజపా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. విద్య రంగ సమస్యల సాధనలకు ఎస్‌ఎఫ్ఐ సమరశీల రాజీలేని పోరాటాలు నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి బూడిగ వెంకటేష్, జై చరణ్, సురేష్, రాము, దాసు, మల్లేష్, రాజు, పావని, మంజుల, రోజా, నందిని తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద మసీద్ కమిటీ రద్దు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: పట్టణంలోని పెద్దబజార్ లోని పురాతన పెద్ద మసీద్ (సారాయే మీరాలం)ను వక్ఫ్‌బోర్డు అధికారులు శనివారం స్వాదీనం చేసుకున్నారు. ఇప్పటివరకు శనివారం స్వాదీనం చేసుకున్నారు. ఇప్పటివరకు ఉన్న మసీద్ కమిటీ పదవీకాలం ముగియడంతో కమిటీని రద్దు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు కమిటీ రద్దు అయినట్లు మసీద్‌లో నోటీసు అంటించారు. ఈ సందర్భంగా వక్ఫ్‌బోర్డు టాస్క్‌ఫోర్స్ ఓఎస్‌డీ మహమ్మద్ ఆసిఫ్‌అలీఖాన్ మాట్లాడుతూ పట్టణంలోని పురాతన పెద్ద మసీద్ కమిటీ పదవీకాలం ముగిసిందన్నారు. ప్రస్తుతం ఎన్నికలు జరిగి కొత్త కమిటీని ఎన్నుకునేంతవరకు మసీద్, దాని ఆదీనంలోని షాపింగ్ కాంప్లెక్స్‌లను స్వాదీనం



చేసుకున్నట్లు తెలిపారు. ఈ మసీద్‌కు నిర్వహణ బాధ్యత ప్రత్యేకాధికారిగా వక్ఫ్‌బోర్డు ఇన్‌స్పెక్టర్ మహమూద్ వ్యవహరిస్తారని తెలిపారు. ప్రస్తుతం మసీద్‌ను యాజమాన్యం కింద స్వాదీనం చేసుకున్నట్లు తెలిపారు. కొత్త కమిటీని నియమించేందకుగాను త్వరలోనే ఎన్నికలు నిర్వహిస్తామని, ఇందుకుగాను ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తు స్వీకరిస్తామని తెలిపారు. ఎక్కువ మంది దరఖాస్తులను స్వీకరిస్తామని తెలిపారు. ఎక్కువ మంది దరఖాస్తు చేసుకుంటే ఎన్నికలు నిర్వహిస్తామని ఒకే పేరు, ఒకటే ప్యానల్ కింద దరఖాస్తు వస్తే ఏకగ్రీవంగా కమిటీని ఎంపిక చేస్తామన్నారు. ఇప్పటి నుంచి మసీద్, షాపింగ్ కాంప్లెక్స్ లావాదేవీలన్ని వక్ఫ్ బోర్డు యాజమాన్యం నిర్వహిస్తుందన్నారు. కార్యక్రమంలో లీగల్ అడ్వయిజర్ మహమ్మద్ ఇమ్రాన్, సర్వేయర్ మహమ్మద్ మాజీద్, ఇన్‌స్పెక్టర్ మహమూద్ తదితరులు పాల్గొన్నారు.

## క్షేత్ర స్థా యిలో విద్యుత్ లైన్లను పర్యవేక్షించాలి

ప్రజాపక్షం/నందికొండ: వర్షంలేదు, ఈదురు గా లులు లేవు, అయినా సరే గంటల తరబడి విద్యుత్ సరఫరాలో తీవ్రఅంతరాయం పక్కనే ప్రధాన జల వి ద్యుత్ ఉత్పత్తి కేంద్రం ఉండి, పుష్కలంగా కరెంట్ ఉన్నా కూడా నందికొండ మున్సిపాలిటీలో అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరాను చేయడంలో విద్యుత్ శాఖ పూర్తిగా విఫలమవుతోంది. శుక్రవారం రాత్రి 9 గంటలకు నిలిచిపోయిన విద్యుత్ సరఫరా మరుసటి రోజు శనివారంఉదయం ఏడుగంటలకు రావటం అంటే దాదాపు 10 గంటల పాటు కాలనిలోవిద్యుత్ సరఫరా నిలిచిపోయింది అందుకు కాలనీ వాసులు ఎంత ఇబ్బందికి గురయ్యారో వారిమాటల్లోనే తెలుస్తుంది. ప్రతిరోజు ఎప్పుడూ పడితే అప్పుడు వేళాపాళా లేకుండా ఎడాపెడా విద్యుత్ కోతలు తమనుఇబ్బందులకు గురి చేస్తున్నాయని హిల్ కాలనీలో విద్యుత్ సరఫరాకు తరచూ అంతరాయం కలుగుతోందని పక్కనే అతి పెద్ద రిజర్వాయర్ ఒకవైపు, ప్రధాన అతి పెద్ద జల విద్యుత్ ఉత్పత్తి కేంద్రం మరోవైపు ఉండి కూడా ఇదేంటని కాలనీవాసులు ప్రశ్నిస్తున్నారు.రాత్రి వేళ కరెంట్ కోతతో దోమలు దండ యాత్రతో తమకు కంటిమీద కునుకు లేకుండా పోయిందని ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు అల్లాడిపోయారని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఏవైనా మరమ్మతులు ఉంటే ముందస్తు సమాచారంతో అధికారికంగా విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తూ ఉంటారు అవి అధికారిక కరెంట్ కోతలు అంతవరకూ బాగానే ఉంది. కానీ ఎప్పుడు పడితే అప్పుడు కరెంట్ కోతలను ఏమనాలని అర్ధరాత్రి వేళల్లో కూడా విద్యుత్ సరఫరా నిలుపుదల చేయడం అనధికార కోత కాక మరేంటని ఉదయాన్నే పిల్లలు స్కూల్‌కి ఉద్యోగస్తులు ఆఫీసులకు వెళ్లే సమయంలో ఇలా వేళాపాళాలేకుండా కరెంట్ కోతలు వి ధిం చి, ఇబ్బందులకు గురిచేయడంపై స్థానికులు ప్రశ్నిస్తున్నారు.నిర్వహణ లోపం వల్లే పదే పదే వస్తున్న అంతరాయాలు విద్యుత్ వినియోగదారులను తీవ్ర ఇబ్బందులకు గు రి చేస్తున్నాయి. నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించాలంటే విద్యుత్ నెట్ వర్క్‌లో నిర్వహణ, మరమత్తులే అత్యంత కీలకం అవి మొక్కుబడిగా చేయడం వల్లే తరచూ విద్యుత్ సరఫరా లో అంతరాయాలకు కారణమవుతున్నట్లు వినియోగదారులు పేర్కొంటు న్నారు. నిత్యం క్షేత్ర స్థాయి లో విద్యు త్ లైన్లను పర్యవేక్షించాలని ఉన్నతాధికారులు ఆదేశించినా.. కింది స్థాయి అధికారులు మాత్రం చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్నఆరోపణలు వస్తున్నాయి. ఇప్ప టికైనా సంబంధిత ట్రాన్స్‌కో అధికారులు స్పం దించి, అప్రకటిత విద్యుత్ కోతలను నివారించి, విద్యుత్తు సరఫరాలో అంతరాయం లేకుండా ప్రజలు ఇబ్బందులు పడకుండాచర్యలు చేపట్టాలని, స్థానికులు కోరుతున్నారు.

## లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన పెంచుకోవాలి

**జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

ప్రజాపక్షం /నల్లగొండ: మహిళలపై లైంగిక వేధింపుల నిరోధిక చట్టం 2013 పై అవగాహన పెంచుకోవా లని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. ఉదయాదిత్య భవన్ లో, పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధిక చట్టం 2013 పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్క మహిళ వేధింపులకు గురి అయితే భయపడి దాచకుండా తప్పకుండా కంప్లైంట్ చేసే విధంగా మహిళలకి అవగాహన కల్పించాలి ధైర్యం ఇవ్వాలాన్నారు, చట్టాన్ని తప్పుగా కూడా ఉపయోగించవద్దని ఆడ పిల్లలు ఎంతో కష్టపడి చదువుకుని ఈ స్థాయికి వచ్చినంక కూడా వేధింపులు ఎదుర్కోవడం అంటే చాలా బాధాకరమైన విషయం. మన ఇంటి నుండే ఆడ మగ పిల్లలు ఇద్దరిని సమానంగా పెంచాలి సమాన న్యాయం గురించి నేర్పించాలి అని అన్నారు. డిస్టిక్ లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రెటరీ దీప్తి మేడం మాట్లాడుతూ చట్టం 2013లో పార్లమెంట్ ఆమోదించడం జరిగినదనీ చట్టం గురించి వివరంగా చెప్పారు అలాగే ఈ చట్టం పట్ల విస్తృతమైన ప్రచారం నిర్వహించాలిఅని అన్నారు,జిల్లా సంక్షేమ అధికారి కె వి కృష్ణవేణి మేడం మాట్లాడుతూ ఎలొసిసిను జిల్లా స్థాయిలో ఏర్పా టు చేసాము ఐసిసి ICCలను అన్ని మండల మరియు పది మందికి మించి పని చేస్తున్న పని ప్రదేశాలలో ఏర్పాటు చేశాము మండల స్థాయిలో నోడల్ ఆఫీసర్స్ నీ నియమించి అసంఘటిత రంగంలో పనిచేసే మహిళలకు ఈ చట్టం ఉపయోగించుకునే విధానం పట్ల అవగాహన కల్పించడం జరిగినది అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఈఓ జిల్లా పరిషత్ డిస్టిక్ ఫిషరీస్ ఆఫీసర్ పిడి హౌసింగ్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈడబ్ల్యూ ఐడిసి డిప్యూటీ సీఈఓ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఇంటర్నల్ కమిటీమెంబర్స్‌టిడిపివాళ్ళుసూపర్వైజర్లు పాల్గొన్నారు.

# ఇన్‌చార్జిల పాలనలో అంగన్‌వాడీ కేంద్రాలు

ప్రజాపక్షం/ మిర్యాలగూడ: మిర్యాలగూడ ఐసీడీఎస్ అర్బన్ ప్రాజెక్టు పరిధిలోని సుమారు 14 అంగన్‌వాడి కేంద్రాల్లో టీచర్స్ పోస్టులను భర్తీ చేయకపోవడంతో ఇన్‌చార్జిల పాలన సాగుతుంది. ప్రాజెక్టు పరిధిలో కొన్ని అంగన్‌వాడిలో పైలట్ ప్రాజెక్టుగా ప్రీ స్కూల్ ఎడ్యుకేషన్ ప్రారంభించినట్లు తెలిసింది. వాటిలో బోధన టీచర్లను నియమించాల్సి ఉంటుంది. అయితే ఈ సంవత్సరం నుంచి ఏదో విధంగా గడిచిపోతుంది, వచ్చే విద్యా సంవత్సరం నుంచి అన్ని అంగన్‌వాడి కేంద్రాల్లో ప్రారంభించే అవకాశం ఉంది. అయితే మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలోనే సంవత్సరం నుంచి 14 పోస్టులు ఖాళీలుంటే వేరే ప్రాజెక్టు పరిధిలో ఇంకా ఎన్ని పోస్టులునానయో మరీ ప్రీస్కూల్ ఎడ్యుకేషన్ ఎలా సాగుతుందని ప్రజలు అంటున్నారు. ఇన్‌చార్జిలుగా ఉండి అంగన్‌వాడిల్లో



పాలన చూడాల్సిన అదనపు బాధ్యత వారిపై ఉంది. ఇన్ని ఖాళీలు ఉంటే ఎలా అని అంగన్‌వాడి పిల్లల తల్లిదండ్రులు పేర్కొంటున్నారు. ఇదేవిధంగా అంగన్‌వాడి ఆయాల పోస్టులు 58 వరకు ఖాళీలున్నాయి. ఇటీవల అర్హత ఉన్న 29 మంది ఆయాలు మినీ అంగన్‌వాడి టీచర్లుగా పదోన్నతి పొందడం వల్ల ఖాళీలు పెరిగాయి. టీచర్లు లేని ఆయాలు, ఆయాలు లేని చోట టీచర్లు బాధ్యతలు నిర్వహిస్తూ అంగన్‌వాడి బడిని నడుపుతున్నారు. ఈ విధంగా ఉంటే సజావుగా ఎలా సాగుతాయని తల్లిదండ్రులు అంటున్నారు. వెంటనే ఖాళీలు భర్తీ చేసి అంగన్‌వాడిలను సమర్ధవంతంగా నడపాలని తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ విషయా న్ని ఐసీడీఎస్ సీడీపీవో రేఖల మమత దృష్టికి తీసుకురాగా ఖాళీల గుఇరంచి ఉన్నతాధికారులకు నివేదిస్తున్నట్లు తెలిపారు. ఖాళీలోల ఇన్‌చార్జిలు ఏ లోటు లేకుండా సమర్ధవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎన్నికల కోడ్ పూర్తి కాగానే ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉందని, అనంతరం భర్తీ చేసేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉందన్నారు.

## అన్నెపర్తి శేఖర్ అక్రమ అరెస్ట్ ముమ్మాటికి కక్షసాధింపు చర్యే

*** దళిత నాయకుడు అన్నెపర్తి యాదగిరి**



ప్రజాపక్షం/చండూరు : దళిత నాయకుడు , మాజీ కౌన్సిలర్ అన్నెపర్తి శేఖర్‌ని అక్రమంగా ఇంటిపై దాడిచేసి అర్ధరాత్రి అరెస్ట్ చేయడం ముమ్మాటికి కక్షసాధింపు చర్యే అని బిజెపి దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి అన్నెపర్తి యాదగిరి అన్నారు. శనివారం ఆయన చండూరులో శేఖర్ కుటుంబ సభ్యులను కలిసిన అనంతరం మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో ప్రభుత్వ హామీలను, వైఫల్యాలను ప్రశ్నిస్తే కక్షగట్టి అరాచకంగా భయభ్రాంతులకు గురిచేసేలా అరెస్ట్ చేయడం సిగ్గుచేటని అన్నారు. దళితులపై ఇలాంటి దాడులు అరెస్ట్ లు చేయిస్తే చూస్తూ ఊరుకోమని అన్నారు. పార్టీలకతీతంగా దళిత సంఘాల ఐఖ్య వేదిక ద్వార నిరసన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి అన్నెపర్తి సంతోష ,బిజెపి ఎస్సీ మోర్చ పట్టణ ప్రధాన కార్యదర్శి దుబ్బ గణేష్ ,అన్నెపర్తి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ కవితకు స్వాగతం పలికిన ఎంజియు విద్యార్థి నాయకులు



ప్రజాపక్షం /నార్కట్‌పల్లి : ఖమ్మం పర్యటనకు వెళుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను మహాత్మా గాంధీ యూనివర్సిటీ విద్యార్థులు నార్కట్‌పల్లి వద్ద కలిసి స్వాగతం పలికారు. ఇటీవలే యూనివ ర్సిటీలో నెలకొన్న సమస్యలపై ఆమెతో చర్చించగా త్వరలో విద్యార్థులతో మాట్లాడతానని ఆమె తెలిపారు. జాగృతి జిల్లా కన్వీనర్ బోనగిరి దేవేందర్ యూనివర్సిటీ విద్యార్థులు ఉన్నారు ఉన్నారు.

## జాతరలు సంస్కృతి సంప్రదాయాలకు నెలవులు





ప్రజాపక్షం/ హాలియా: తెలంగాణ సంసృతి సంప్రదాయాలకు నిలువుగా జాతరలు నిలుస్తాయని స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎం సి కోటిరెడ్డి అన్నారు. మండలంలోని మారేపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీ సమేత వెంకటేశ్వర స్వామి జాతర సందర్భంగా గ్రామంలో నిర్వహిస్తున్న ఎడ్ల పందాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి స్థానిక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఎడ్ల పందాలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాంప్రదాయాలకు జాతరలు ప్రతిబింబిస్తాయన్నారు. పూర్వకాలం నుంచి వస్తున్న ఈ సాంప్ర దాయాలను ప్రజలు కొనసాగిస్తూ రానున్న తరానికి సంసృతి సంప్ర దాయాలను తెలిసేలా వీటిని నిర్వహించడం గర్వకారణం అన్నా రు. ఈ కార్యక్రమంలో హైకోర్టు సీనియర్ న్యాయవాది అంజాద్ ఖాన్, అనుముల యాదయ్య, మారేపల్లి క్రాంతి, మెండే ఏడుకొం డలు, రుద్రాక్ష బిక్షపతి, శ్రీను, భీమ నాయక్, వెంకటయ్య, దుర్గ శంకర్, నాగరాజు, గణపతి, వెంకన్న,పాల్గొన్నారు.

# గిరిజనులను చైతన్యం చేసిన మహనీయుడు శ్రీసంత్ సేవాలాల్ మహారాజ్









**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్:** పశుపోషణలో సంచార జాతులుగా ఉన్న గిరిజనులను చైతన్యం చేసి స్థిరనివాసాలు ఏర్పాటు చేసిన మహనీయుడు శ్రీ సంత్ సేలావాల్ మహారాజ్ అని తెలంగాణ బంజార ఉద్యోగ సేవా సంఘ్ జిల్లా అధ్యక్షులు పాతులోతు ధారాసింగ్ నాయక్, డివిజన్ అధ్యక్షులు వాంకుడోతు వెంకన్న నాయక్‌లు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జివివి గార్డెన్‌లో జరిగిన సేవాలాల్ మహారాజ్ భోగ్ బండార్‌లో వారు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ స్ఫూర్తితో హక్కుల సాధన కోసం లంబాడీలు ఐక్యంగా ఉండాలని కోరారు. ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ ఉద్యోగులకు ప్రభుత్వం సెలవు ప్రకటించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మంగ్తా నాయక్, జిల్లా కోశాధికారి గుగులోతు హుస్సేన్ నాయక్, భూక్యా పాండు నాయక్, ధరావత్ రవీందర్ నాయక్, గోపి నాయక్, లింగా నాయక్, హరిసింగ్ నాయక్, పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కోదాడ:** సంత్‌సేవాలాల్ మహరాజ్ స్ఫూర్తితో నేటి యువత ముందుకు వెళ్లాలని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మి నారాయణరెడ్డి, జిల్లా గ్రాంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు అన్నారు. శనివారం కోదాడ పట్టణంలోని హుజూర్‌నగర్ రోడ్డులో సంత్‌సేవాలాల్ జయంతి ఉత్సవ కమిటీ కన్వీనర్ బాణోతు బాబునాయక్ ఆధ్వర్యంలో 286 జయంతి ఉత్సవాలలో వారు పాల్గొని మాట్లాడారు. సంత్‌సేవాలాల్ గిరిజన జాతి అభివృద్ధి కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గొప్ప వ్యక్తి అని, భావి తరాలకు తెలియజెప్పాల్సిన అవసరం మనందరిపై ఉందన్నారు. మంత్రి ఉత్తమ్, ఎంఎల్‌ఎ పద్మావతి దృష్టికి తీసుకెళ్లి సంత్ సేవాలాల్ మహారాజ్ భవన నిర్మాణానికి కృషి చేస్తామని అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల, కళాశాల విద్యార్థులు బంజార పాటలకు సంప్రదాయ దుస్తులు ధరించి ఆట పాటలతో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ ఏపూరి తిరపమ్మసుధీర్, డాక్టర్ దశరథ, తహసిల్దార్ హిమబిందు, కమిటి అధ్యక్షులు బాణోతు బాబునాయక్, భూక్య రవినాయక్, మాలోతు సైదానాయక్, బర్మావత్ రాజునాయక్, నందలాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/కొండమల్లేపల్లి :** గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను శనివారం ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం మండల అధ్యక్షుడు లాలునాయక్, ప్రధాన కార్యదర్శి సురేష్ నాయక్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. చౌరస్తాలో సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి బంజారా నాయకులు నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా మల్లేల గుట్టవద్ద ఉన్న బంజారా భవన్ వద్దకు వెళ్ళి భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ డా. వేణుధర్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ నాయిని జమున మాధవరెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఊట్కూరి వేమన్‌రెడ్డి, ఎంఈవో నాగేశ్వర్‌రావు, కాసర్ల వెంకటేశ్వర్లు, కొర్ర లోక్యనాయక్, జగన్‌నాయక్, రవినాయక్, శంకర్‌నాయక్, రాజునాయక్, మంగ్యనాయక్, రాములునాయక్, వస్త్రాం, సీతారాం, నాగేశ్వర్, రమేష్, పాండునాయక్, సకృనాయక్, బంజారా నాయకులు, బావోజిలు తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/సూర్యాపేట:** బంజారల సంస్కృతి, సాంప్రదాయాలలను సంరక్షించిన మహనీయుడు శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఆర్‌డిఓ వేణుమాధవరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని జివివి గార్డెన్‌లో జరిగిన శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని ఉత్సవ కమిటీ కన్వీనర్ ధరావత్ వీరన్న నాయక్ అధ్యక్షతన నిర్వహించిన భోగ్ భండార్ కార్యక్రమంలో పాల్గొని సేవాలాల్ మహారాజ్, మేరామాయాడిలకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలోని బంజార ఉద్యోగులకు రాష్ట్ర ప్రభుత్వం సెలవు ప్రకటించడం హర్షణీయమన్నారు. హైద్రాబాదులో నిజాం నవాబు పాలనలో గోవులు, చెట్లను పెంచారని, పర్యావరణ పరిరక్షణకు, పరిశుభ్రతకు ఆయన ఎంతో ప్రాధాన్యత ఇచ్చేవారని గుర్తు చేశారు. బంజారలు విద్యావంతులు కావాలని, చెడు వ్యాసనాలకు దూరంగా ఉండాలని ప్రజలకు బోదనలు చేసి చైతన్యం చేశారన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు శ్యాంసుందర్ రెడ్డి, లాలు నాయక్, హరిచంద్ర ప్రసాద్, కృష్ణయ్య, కో కన్వీనర్ జాటోతు రాజేష్ నాయక్, ధారాసింగ్ నాయక్, మంగ్తా నాయక్, వాంకుడోతు వెంకన్న నాయక్, హుస్సేన్ నాయక్, భూక్యా పాండు నాయక్, అజయ్ నాయక్, చత్రు నాయక్, వెంకటేష్, నాగు, సైదా, విమల, స్వప్న, లింగా, గోపి, బాలు నాయక్ పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మోతె:** గిరిజనుల ఆరాధ్యదైవం శ్రీ సద్గురు సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను శనివారం మండలంలోని రాంపురంతండాలో ఘనంగా నిర్వహించారు. భోగ్ బండార్ కార్యక్రమం నిర్వహించి సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన శక్తి మండల అధ్యక్షులు గుగులోతు సురేష్ నాయక్, దేవేందర్, రాములు, మహేందర్, లకుముడు,పాల్గొన్నారు.

**ప్రజాపక్షం /నార్కట్ పల్లి :** మండలం పరిధిలోని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం, ఎస్సీ ఎస్టీ సెల్ ఆధ్వర్యంలో శ్రీశ్రీశ్రీ సంత్ సేవాలాల్ 284వ జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన సర్వీసుల శాఖ యూత్ ఆఫీసర్ రామావత్ సైదా నాయక్ ముఖ్య అతిథిగా విచ్చేసి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ సంత్ సేవాలాల్ సామాజిక పరివర్తన ఉద్యమకారుల పరంపరలో ఒకరిగా అభివర్ణించారు. సామాజిక పరివర్తన సమ్మిళిత సమాజం కొరకు 22 సూత్రాలను అందించి మొత్తం సమాజం కొరకు శక్తివంచన లేని స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచే మార్గాన్ని అందించారన్నారు. ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా జ్ఞానవంతులై మానవీయ సమాజం కొరకు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ పూజలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.రిజిస్ట్రార్ ఆచార్య అల్వాల రవి, ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ డా మద్దిలేటి, డా మారం వెంకటరమణారెడ్డి, డా మిర్యాల రమేష్, డా సురేష్ రెడ్డి,రమేష్ నాయక్, నరసింహా, అనిత, షరీఫ్ పండరయ్య అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ధర్మభిక్షం జీవితం ఆదర్శప్రాయం






**ప్రజాపక్షం/నల్లగొండటౌన్:** స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు,మాజీ ఎంపీ, ఎమ్మెల్యే, ప్రజల మనిషి, అనునిత్యం పేద ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడిన వ్యక్తి,గీత కార్మికుల గొంతుకై నినదించిన ధర్మ బిక్షం ఆస్తులు కోసం కాకుండా విలువల కోసం నిరంతరం పోరాటం చేశాడని బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చక్రహరి రామరాజు కొనియాడారు. శనివారం ధర్మ బిక్షం గౌడ్ జయంతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా బిసి సం క్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామరాజు మాట్లాడుతూ బహుజనలో ఎదుగుదలకు నిరంతరం పాటు పడిన వ్యక్తి ధర్మబిక్షం గౌడ్ అని అప్పటి రాజకీయాల్లో మహోన్నతమైన విలువలు కలిగిన మహనీయుడని పేర్కొన్నారు. నేటి రాజకీయ నాయకులకు ఆయన ఆదర్శప్రాయంగా ఉండాలని ఆయనను చూసి చాలా నేర్చుకోవాలని తెలిపారు. ధర్మ బిక్షం ఆశయాలను ప్రతి ఒక్కరు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ఈ కార్యక్ర మంలో బీసీ సంక్షేమ సంఘం సీనియర్ ఉపాధ్యక్షులు నల్ల సోమ మల్లయ్య. జిల్లా ప్రధాన కార్యదర్శి నేలపట్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులు కంది సూర్యనారాయణ, అదనపు ప్రధాన కార్యదర్శి గోలి విజయ్ కుమార్, ఉపాధ్యక్షులు శంకర్ ముదిరాజ్, శ్యాంసుందర్, కార్యదర్శి ఆదినారాయణ, యాదగిరి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## జయంతిని రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి

తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమర యోధుడు బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతి సందర్భంగా బిసి విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పూల మాలలతో ఆయనకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిసి విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు అయితగోని జనార్దన్ గౌడ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడిగా, ఎమ్మెల్యేగా, ఎంపిగా, ఆయన సమాజానికి చేసిన సేవలు వెలకట్టలేనివన్నారు.ధర్మ బిక్షం జయంతి వర్ధంతి కార్యక్రమాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని బిసి సంఘం తరపున డిమాండ్ చేస్తూ ఉన్నా కమ్యూనిస్టు నాయకునిగా సబ్బండ వర్గాలు, పీడిత ప్రజల హక్కుల కోసం ఆయన ఎన్నో పోరాటాలు,త్యాగాలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షుడు కర్నాటి యాదగిరి, బీసీ యువజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారింగ నరేష్ గౌడ్ ,బీసీ యువజన సంఘం నాయకులు రావుల రాజేష్ గౌడ్, నర్సి ంగ్ శివ కోటేష్ గౌడ్ ,నిరంజన్ ,నాగ చారి ,మనోజ్, చింటూ ,పెద్దవోని శీను గౌడ్ గోపి తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/గుండాల:** ప్రముఖ్య కమ్యూనిస్టు నాయకుడు, స్వాతంత్ర సమయ యోధుడు, మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మబిక్షం 103వ జయంతి సందర్భంగా శనివారం గుండాల మండల పరిధిలోని సుద్దాల గ్రామంలో సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్మబిక్షం చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కుసుమాని హరిచంద్ర, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్యలు మాట్లాడారు. వృత్తి సంఘాలను నిర్మించడంలో కీలక పాత్ర పోషించి, పోరాటాలు నిర్వహించడం జరిగిందని, ఉమ్మడి నల్గొండ జిల్లా మూడు పర్యాయాల ఎంఎల్ఏగా, రెండు పర్యా యాల ఎంపిగా ప్రజలకు సేవలందించిన నాయకుడని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కార్యదర్శి పడకంటి సత్యనారాయణ, కార్యవర్గ సభ్యులు శ్రీను, కృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/మిర్యాలగూడ:** తెలంగాణ సాయుధ పోరాట యోధుడు, స్వాతంత్ర్య సమర యోధుడు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం సేవలు మరువలేనివని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. శనివారం ధర్మభిక్షం 103వ జయంతి సందర్భంగా పట్టణంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిఆ మాట్లాడారు. కార్యక్రమంలో కల్లు గీత వృత్తిదారుల కన్వీనర్ అయిలి వెంకన్నగౌడ్, బీసీ యువజన సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఈడిగ శ్రీనివాస్, నరేష్, పానుగంటి విజయ్, వెంకటేష్ పాల్గొన్నారు.

# ఆటో జెఎసి ఆధ్వర్యంలో ఆందోళన



**ప్రజాపక్షం/ఖమ్మం :** రాష్ట్ర ప్రభుత్వం ఆటో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని జిల్లా ఆటో యూనియన్ జేఏసి ఆధ్వర్యంలో శనివారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసి నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు ప్రవేశపెట్టడం వల్ల ఆటో కార్మికుల జీవితాలు దుర్భరంగా మారాయని ఆరోపించారు. రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆటో డ్రైవర్లకు సంక్షేమ పథకాలను అమలు చేస్తామని చెప్పి బంద్‌ను విరమింపజేసి ఇప్పుడు కనీసం స్పందించడం లేదన్నారు. ప్రభుత్వం ఆటో వర్కర్లకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పాటు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని వర్తింపజేయాలని, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, డీజిల్, గ్యాస్, పెట్రోల్ పై జిఎస్టి పరిధిలోకి తీసుకుని రావాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ వైఖరి కారణంగా 60 మంది ఆటో కార్మికులు వివిధ కారణాలతో మరణించారని తెలిపారు. మరణించిన ప్రతి కుటుంబానికి ఐదు లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, 2019 మోటార్ యాక్ట్‌ను రద్దు చేయాలని జేఏసి నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి పేరబోయిన మోహన్‌రావు, సిఐటియు కార్యదర్శి ఉపేందర్, టియుసిఐ నాయకులు శ్రీనివాస్ తదితరులు ప్రసంగించగా ఈ కార్యక్రమంలో లక్ష్మి నారాయణ, మల్లికార్జునరావు, విద్యాసాగర్, వెంకన్న, శ్రీను, నాగేశ్వరరావు, భద్రం, రమేష్, నర్సయ్య, రాందాస్, బాషా తదితరులు పాల్గొన్నారు

# మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్



**ప్రజాపక్షం/ఏన్కూరు:** మెదక్ జిల్లా చేగుంట మండలంలో సిఆర్పిలుగా విధులు నిర్వహిస్తూ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన రమేష్, ఎర్ర శ్రీనివాస్ కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం నాయకులు డిమాండ్ చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ మండల వనరుల కార్యాలయం ఎదుట శనివారం నల్లబ్యాడ్జీలతో నిరసన తెలిపి రెండు నిముషాల పాటు మౌనం పాటించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే స్పందించి రెండు కుటుంబాలకు రూ.10లక్షల ఎక్స్‌గ్రేషియో ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు కుటుంబంలో అర్హులైన ఒకరికి కారుణ్య నియామకం క్రింద ఉద్యోగం ఇవ్వాలన్నారు. రాష్ట్ర అధికారులు సమ్మె కాలంలో సమగ్ర శిక్షా ఉద్యోగులకు ఇచ్చిన హామీల ప్రకారం ప్రిసీడింగ్ వెంటనే విడుదల చేసి ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌ఎస్‌యుఎన్ మండల అధ్యక్షులు కృష్ణప్రసాద్, మెసెంజర్స్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుద్రగిరి, సిబ్బంది హరిత, లత, సుమన్, శివాజి, సాంబయ్య, కెజిబివి సిబ్బంది మంగతాయారు, విజేత, వినోద, సరిత, అపర్ణ, కవిత తదితరులు పాల్గొన్నారు.

# అనంతరామయ్యకు మంత్రి తుమ్మల ఘన నివాళి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** గుత్తా అనంతరామయ్యకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం నివాళులు అర్పించారు. మండల పరిధిలోని జన్నారం గ్రామానికి చెందిన కాంగ్రేస్ జిల్లా నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు తండ్రి అనంతరామయ్య మృతి చెందిన సంఘటన తెలుసుకున్న మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జన్నారం గ్రామంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం గుత్తా వెంకటేశ్వరరావును పరామర్శించి ధైర్యంగా ఉండాలని కోరారు. నివాళులు అర్పించిన వారిలో కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఖమ్మం కార్పొరేటర్ కాపర్తకు మురళి, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీ నారాయణ, మాజీ రైతుబందు సమన్వయ సమితి సభ్యులు వెంకటేశ్వరరావు, వైరా మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, కాంగ్రేస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేందర్, వివిధ పార్టీల నాయకులు కరణం ప్రసాద్, మేడా ధర్మారావు, యండ్రాతి శ్రీను బానోతు రామారావు, రేగళ్ల నాగయ్య, జాగర్లమూడి సురేష్, శోభన్‌నాయక్, నల్లమల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సమాజ స్థాపకుడు సేవాలాల్

**ప్రజాపక్షం/చింతకాని :** ఉత్తమ సమాజ స్థాపకుడు సంత్ సేవాలాల్‌అని చింతకాని తహసీల్దార్ కూరపాటి అనంతరాజు కొనియాడారు. సంత్ సేవాలాల్ 286వ జయంతిని చింతకాని మండలం వందనం గ్రామంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తహసీల్దార్ అనంతరాజు మాట్లాడుతూ వెనుకబడిన బంజారాను జ్ఞాన భోధనతో తాత్విక పునాదినిచ్చిన దీపం సేవాలాల్ అని కీర్తించారు. అంతకు ముందు పూజలు , సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తహసీల్దార్ వీరభద్రునాయక్, గిర్ధావర్ సోయం రఘు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్, బంజారా పెద్దలు లకావత్ నాగులు, లకావత్ రామకృష్ణ, బాణోత్ రమేష్, షేక్ జానీ, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్మీజవాన్‌ను హెడ్‌క్వార్టర్స్‌కు అప్పగింత

## వైరా ఎసిపి రెహ్మాన్



**ప్రజాపక్షం/చింతకాని :** ఆర్మీ జవాన్ బూదాల మనోజ్ విధులకు గైర్హాజరై తప్పించుకొని తిరుగుతున్న నేపధ్యంలో ఆర్మీ అధికారుల డిజెక్టర్ ఉత్తర్వుల ప్రకారం ఆయన్ను పట్టుకొని హెడ్‌క్వార్టర్స్‌కు అప్పగించినట్లు వైరా ఏసీపీ రెహ్మాన్ తెలిపారు.చింతకాని పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఎసీపీ మాట్లాడుతూ సదరు జవాన్ గతంలో కూడా విధులకు గైర్హాజరైనట్లు ,అతనిపై లైంగిక వేధింపుల కేసుతోపాటు భార్యను వేధించిన కేసుల్లో నిందితుడిగా ఉన్నాడని ఏసీపీ తెలిపారు. పదిరోజుల క్రితం నాగులవంచ పెట్రోల్‌బంక్‌లో అర్ధరాత్రి జరిగిన ఘర్షణలో కూడా మనోజ్ నిందితుడన్నారు. ఎలాంటి ఆరోపణలు లేకుండా నిష్పక్షపాతంగా విచారణ జరుపుతున్న క్రమంలో బూదాల మనోజ్ అనే ఆర్మీజవాన్ ఉద్దేశ్యపూర్వకంగా సామాజిక మాధ్యమాల్లో పోలీసులపై అసత్య ఆరోపణలు చేస్తున్నారన్నారు. చట్టవ్యతిరేక కార్యకలాపాలు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు.

# మీనాక్షి నటరాజన్ నియామకం పట్ల హర్షం



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్ర కాంఎగ్రస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జిగా మీనాక్షి నటరాజన్‌ను నియమించడం పట్ల రాష్ట్ర యువజన కాంగ్రేస్ మాజీ ప్రధాన కార్యదర్శి కట్ల సంతోష్ ఓ ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. మీనాక్షి నటరాజన్‌కు తెలంగాణ కాంగ్రేస్ రాజకీయాల పట్ల పూర్తి అవగాహన కలిగిన వ్యక్తి మాజీ పార్లమెంటు సభ్యురాలిగా, అఖిల భారత ఎన్‌ఎస్‌యుఐ అధ్యక్షురాలిగా, మధ్యప్రదేశ్ యువజన కాంగ్రేస్ అధ్యక్షురాలిగా క్రమశిక్షణ కలిగిన కాంగ్రేస్ నాయకురాలిగా ఎదిగారని, తెలంగాణ రాష్ట్రంలో అటు పార్టీని, ప్రభుత్వాన్ని సమన్వయం చేస్తూ ముందుకు నడుపుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. మీనాక్షి నటరాజన్‌ను తెలంగాణ కాంగ్రేస్ వ్యవహారాల ఇంచార్జిగా నియమించినందుకు కర్గేకి, మాజీ అధ్యక్షులు రాహుల్‌గాంధికి ధన్యవాదాలు తెలిపారు.

# ఘనంగా శ్రీసంత్ సేవాలాల్ జయంతి



**ప్రజాపక్షం/వైరా:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో బంజారాహిల్స్ బంజారా భవన్ నందు శ్రీసంత్ సేవాలాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటి సిఎం భట్టివిక్రమార్కతో పాటు మంత్రి సీతక్క, ప్రభుత్వ సలహాదారు వేం.నరేందర్‌రెడ్డి, గిరిజన ఎమ్మెల్యేలు, ఎంపిలు, గిరిజన నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ గిరిజనుల ఆరాధ్య దైవం ఎంతో ఆధ్యాత్మికత కలిగి భారతదేశం గర్వించదగ్గ గొప్ప మహోన్నత వ్యక్తి శ్రీసంత్ సేవాలాల్ అని వారి జయంతి సందర్భంగా కొనియాడారు.

# శ్రీ వేంకటేశ్వరునికి ప్రత్యేక పూజలు



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం నందు అలివేలు మంగా, పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వరస్వామికి శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రధానార్చకులు శ్రీనివాసశర్మ ఆధ్వర్యంలో పంచామృతాలతో సర్వాంగాభిషేకం, స్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకుని తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహించారు. స్వామి వారి ఆలయ దాత, అన్నదాన భవనం నిర్మాణ దాత ఎల్వాడం గ్రామానికి చెందిన లక్కిరెడ్డి జయప్రకాశ్‌రెడ్డి, అన్నపూర్ణ దంపతులు స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముందుగా దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికగా ప్రత్యేక పూజల అనంతరం వారికి స్వామి వారి శేష వస్త్రాలు, ప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈఓ కొత్తూరు జగన్మోహన్‌రావు, ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, ఇతర ఆలయ సిబ్బంది, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ జన్మదిన వేడుకలకు బిఆర్‌ఎస్ శ్రేణులు తరలిరావాలి



**ప్రజాపక్షం/ఏన్కూరు:** ఈ నెల17న బిఆర్‌ఎస్ రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పుట్టినరోజు వేడుకలను ఏన్కూరు మండలంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరుగుతుందని, ఈ జన్మదిన వేడుకల్లో బిఆర్‌ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున ఏన్కూరుకు ఉదయం 9గంటలకు తరలిరావాలని బిఆర్‌ఎస్ వైరా నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బానోతు మదన్‌లాల్ అన్నారు. కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా ఏన్కూరు మండలంలో నాచారంలో ఉదయం 9.30 గంటలకు నాచారం వెంకటేశ్వరస్వామి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు, మొక్కలు నాటే కార్యక్రమం, ఏన్కూరులో ఉదయం 10గంటలకు మసీదులో ప్రార్ధనలు, 11 గంటలకు ఏన్కూరు చర్చిలో ప్రార్ధనలు, 12 గంటలకు ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. నియోజకవర్గంలో పరిధిలోని జూలురుపాడు, కారేపల్లి, కొణిజర్ల, వైరా నుండి పెద్ద ఎత్తున బిఆర్‌ఎస్ శ్రేణులు ఏన్కూరులో ఉదయం 9గంటలకు చేరుకోవాలని వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ అన్నారు.

# గుండెపోటుతో ప్రజాపక్షం రిపోర్టర్ గౌస్ మృతి

## ఎమ్మెల్యే వీరేశం, సిపిఐ పార్టీ నాయకుల నివాళులు






**ప్రజాపక్షం/భువనగిరి :** రామన్నపేట మండల ప్రజాపక్షం రిపోర్టర్ యండీ గౌస్ శనివారం ఉదయం గుండెపోటుతో మృతి చెందాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రామన్నపేటకు చెందిన ఎండి గౌస్ మండల విలేకరిగా గత 15 సంవత్సరాలకు పైగా పత్రికా రంగంలో సేవలందిస్తున్నారు. ఆయన రోజులాగే తన ఇంట్లో ఉండగా ఉదయం 11 సమయంలో ఒక్కసారిగా తన ఇంట్లో గుండెపోటుతో కుప్పకూలిపోయారు. గమనించిన కుటుంబ సభ్యులు స్థానికులు వెంటనే ఆయనను రామన్నపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్యులు ఆయనను పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు చెప్పారు. దీంతో స్థానిక నాయకులు పత్రిక విలేకరులందరూ తీవ్ర దిగ్భ్రాంతికి గురి అయ్యారు.

**నివాళులర్పించిన ప్రముఖులు, సిపిఐ పార్టీ నాయకులు, విలేకరులు..**

ప్రజాపక్షం విలేఖరి ఎండి గౌస్ మృతి చెందిన విషయం తెలుసుకున్న నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం రామన్నపేటకు చేరుకొని ఆయన నివాసానికి వెళ్లారు. ఆయన మృతదేహం పై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే సిపిఐ పార్టీ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్, కళ్లెం కృష్ణ గౌడ్, గౌస్ మృతదేహంపై పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎఫ్ఐడబ్ల్యూ జిల్లా కార్యదర్శి బండి జంగమ్మ, సిపిఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ్మ, సహాయ కార్యదర్శి ఎర్ర రమేష్, బాలగోని మల్లయ్య, భగవంత, శివరాత్రి సమ్మయ్య, గంగాపురం వెంకటయ్య, ఊట్కూరి శోభ, రచ్చ యాదగిరి, కళ్లెం యాదగిరి, శివరాత్రి రమేష్, పల్లె మల్లేష్ తదితరులు పాల్గొన్నారు. టియుడబ్ల్యూజే ఐజేయు రామన్నపేట మండల శాఖ అధ్యక్షుడిగా ఎండి గౌస్ కొనసాగుతున్నారు. అలాగే రామన్నపేట మండల విలేకరులు గౌస్ మృతి పట్ల మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన మృతి పట్ల సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాపక్షం విలేకరి ఎండి.గౌస్ మృతిపట్ల సంతాపం

**ప్రజాపక్షం/యాదాద్రి :** రామన్నపేట ప్రజాపక్షం సీనియర్ విలేకరి ఎండి.గౌస్ మృతిపట్ల యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజాపక్షం విలేకర్లు ప్రగాఢ సంతాపం తెలియజేశారు. రామన్నపేట ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించడంలో గౌస్ ముందుండేవారని అన్నారు. ప్రజాపక్షం రిపోర్టర్‌గా సంస్థకు ఎనలేని సేవలు అందించిన గౌస్ అన్ని రాజకీయ పార్టీల మన్ననలు పొందారని పేర్కొన్నారు. ఆకస్మికంగా గుండెపోటుతో మరణించిన గౌస్ ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు.

## న్యూడెమొక్రసీ చలో హైదరాబాద్ జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** ఈ నెల 20న న్యూ డెమోక్రసీ తలపెట్టిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆ సంఘం మండల నాయకులు పగడాల శివ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపుమేరకు 6 గ్యారంటీల అమలు చెయ్యాలని కోరుతూ మున్సిపాలిటీ కేంద్రంలో శనివారం పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ నేపద్యంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కానీ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను మభ్యపెడుతుందని తక్షణమే ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యల పరిష్కారం కోసం ప్రజలంతా ఐక్యమై హైదరాబాద్‌లో జరిగే కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పివైఎల్ నాయకులు పోతగల నరసింహ, పగిడిమర్రి ప్రవీణ్, రంజిత్, రవికుమార్ లాలు, వినయ్, రాజేష్, ప్రసాద్, హరి వర్ధన్, ధనరాజు తదితరులు పాల్గొన్నారు.

## నేతన్న పొదుపు పథకంపై అపోహలు నమ్మొద్దు



**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** తెలంగాణ ప్రభుత్వం అమలు చేయనున్న నేతన్న పొదుపు పథకంపై అపోహలు నమ్మవద్దని ఏడిఓ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. పోచంపల్లి మండల కేంద్రంలోని టై అండ్ డై కోపరేటివ్ సొసైటీలో ఏర్పాటు చేసిన నేతన్న పొదుపు పథకం కోసం దరఖాస్తుల స్వీకరణ చివరి రోజు నిన్నటి వరకు 3160 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ప్రభుత్వం అందించే అన్ని పథకాలకు జియో టాగ్ సంఖ్య కీలకము కావడంతో గతంలో జియో ట్యాగ్ పొందిన వారు కాకుండా కొత్తగా అర్హులైన చేనేత కార్మికులు నేతన్న పొదుపు స్కీం నెంబర్ పొందేందుకు బారులు తీరారు. మగ్గం కలిగిన చేనేత కార్మికుడు, అనుబంధ కార్మికులు నేతన్న పొదుపుకు పథకానికి అర్హులు కావడంతో అనూహ్యంగా గతంలో కంటే విశేష స్పందన రావడం గమనార్హం. ఈ పథకం కింద జియో టాగ్ కలిగిన చేనేత కార్మికుడు పొదుపు ఖాతాలో రూ. 600 పొదుపు చేస్తే ప్రభుత్వం రూ.600 జమ, రూ.1200 పొదుపు చేస్తే ప్రభుత్వం రూ.2400 ఖాతాలో జమ చేస్తుందని ఆయన చెప్పారు. ప్రభుత్వం విడుదల చేసిన నియమ నిబంధనల మేరకు అర్హులైన ప్రతి నేత కార్మికులు అనుబంధ కార్మికులకూ నేతన్న పొదుపు పథకం కింద ప్రభుత్వం డబ్బులను జమచేస్తుందని ఎలాంటి అపోహలకు అనుమానాలకు తావు లేదని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తు చేసుకున్న ప్రతి చేనేత కార్మికుల దరఖాస్తు ఫారాన్ని ఆధారంగా చేసుకుని క్షేత్రస్థాయిలో చేనేత కార్మిక సంఘం ఇతర అనుబంధ సంఘాల సమక్షంలో స్వయంగా మగ్గాలను అనుబంధ కార్మికుల వివరాలను పరిశీలించి తనిఖీ చేసి అర్హులైన వారికి జియో ట్యాగ్ నెంబర్ ఇచ్చి ఖాతాలో ప్రభుత్వం డబ్బులను జమ చేస్తుందని తెలిపారు. సిడిఓ సుస్మిత ఆయన వెంట ఉండి దరఖాస్తులను స్వీకరించారు.

## చావా యువరాజ్ పుట్టినరోజు వేడుకలు



**ప్రజాపక్షం/భువనగిరిరూరల్ :** భువనగిరి పట్టణంలోని శ్రీ ఆర్కే మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ అధినేత డాక్టర్ చావా రాజ్ కుమార్ కుమారుడు అయిదవ పుట్టినరోజు సందర్భంగా భువనగిరి పట్టణంలోని సంక్షేమ బాలుర వసతి గృహం నందు అక్కడ ఉన్న విద్యార్థులకు రానున్న పరీక్షలకు వేసవిని దృష్టిలో ఉంచుకొని వారికి అవసరమైన ఎగ్జామ్ పాడ్స్, పెన్సిల్ బాక్స్, వాటర్ బాటిల్, చేరు మాళ్లను అందజేశారు. తమకుమారుడు పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు అవసరమైన వస్తువులను చేతుల మీదగా డాక్టర్ చావా రాజ్ కుమార్ వారి సతీమణి డాక్టర్ చావా అసలేష కుమార్తె ఆకృతి హాస్టల్ వార్డెన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా హాస్టల్ నందు కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను నిర్వహించి చిన్నారులతో కొంత సమయం గడిపి వారికి రానున్న పరీక్షలను ఉద్దేశించి బాగా చదువుకొని మంచి మార్కులు సాధించవలసిందిగా డాక్టర్ వారిని అభినందించారు. తమకు బహుమతులనీ అందజేసినందుకు విద్యార్థులు డాక్టర్‌కి, బాలుడికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ ఇన్చార్జ్ ఆనంద్, సిబ్బంది అదేవిధంగా ఆసుపత్రి సిబ్బంది శ్రీనివాస్, సాయి పాల్గొన్నారు.

## సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** బంజారాల ఆరాధ్య దైవం సంతు సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుకలను మండలంలోని చీకటిమామిడి తిరుమలనాథ స్వామి ఆలయ ప్రాంగణంలో చీకటిమామిడి నుండి తిరుమలనాథ స్వామి ఆలయం వరకు ర్యాలీ నిర్వహించి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ కమిటీ చైర్మన్ శ్రీరాములు నాయక్, కార్యదర్శి రాజన్ నాయక్, శంకర్ నాయక్, స్వామి నాయక్, సేవాలాల్ కమిటీ తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/బీబీనగర్ :** గిరిజనుల ఆరాధ్య దైవమైన సంతు సేవాలాల్ మహారాజ్ సేవలు ఎల్లప్పుడూ ప్రజల్లో నిలుస్తాయని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గోలి పింగళి రెడ్డి పొట్టోల్ల శ్యామ్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని గుర్రాలదండి గ్రామంలో సేవాలాల్ గుట్టపై స్వామివారి చిత్రపటానికి పూలమాలు వేసి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాజీ ఎంపిటిసి గోలి నరేందర్ రెడ్డి, సేవాలాల్ కమిటీ సభ్యులు చంద్రబాబు నాయక్, గోపి నాయక్, రాజేందర్ నాయక్, సతీష్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



**ప్రజాపక్షం/భువనగిరి:** శ్రీ సంత్ సేవాలాల్ 286వ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలో భువనగిరి బిఆర్ఎస్ పార్టీ పట్టణ మరియు మండల శాఖ ఆధ్వర్యంలో ఘనంగా జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, బిఆర్ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు అతికం లక్ష్మీనారాయణ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఎకనామిక్, స్టాటిస్టిక్స్ సెల్ ఆర్డినేట్స్ అసోసియేషన్ అధ్యక్షులుగా వడ్డెపల్లి వినోద్ కుమార్



**ప్రజాపక్షం/యాదాద్రి :** తెలంగాణ ఎకనామిక్, స్టాటిస్టిక్స్ సెల్ ఆర్డినేట్స్ అసోసియేషన్ ఎన్నికలు సందర్భంగా తెలంగాణ నాన్ గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లాలో అధ్యక్షుడు ధరణికోట భగత్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా వడ్డేపల్లి వినోద్ కుమార్, సెక్రటరీగా జయంత్, ఉపాధ్యక్షుడిగా గుణగంటి వెంకటేష్, జాయింట్ సెక్రటరీ కృష్ణ, కోశాధికారిగా సంతోష్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా శ్రీను, పబ్లిసిటీ సెక్రటరీగా శ్రావణి, ఇసి మెబర్లుగా శారద, భభితలను ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జెఏసి చైర్మన్ జగన్మోహన్ ప్రసాద్, కార్యదర్శి మరియు కోశాధికారి శ్రీకాంత్, TGOs కోశాధికారి ఉపేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్ని ఎన్నికైన వారికి అభినందనలు తెలిపి శాలువాతో సత్కరించారు.

# మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతి



**ప్రజాపక్షం/యాదగిరిగుట్ట :** ప్రముఖ కమ్యూనిస్టు నాయకులు స్వాతంత్ర సమర యోధులు మాజీ పార్లమెంటు సభ్యులు కామ్రేడ్ బొమ్మగాని ధర్మభిక్షం 103వ జయంతిని శనివారం గుండ్లపల్లి కల్లుగీత సహకార సంఘంలో నిర్వహించారు. వారి యొక్క చిత్రపటానికి సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కల్లెంకృష్ణ పూలమాల వేశారు. ఈ సందర్భంగా కల్లెం కృష్ణ మాట్లాడుతూ ధర్మ బిక్షం స్వాతంత్ర ఉద్యమంలో అదే విధంగా తెలంగాణలో జరిగినటువంటి నిజాం రాచరిక వ్యవస్థకు వ్యతిరేకంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ముందుండి పోరాడి జైలు జీవితం అను భవించిన ప్రజానాయకుడని వారు గీతా కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాజీలేని పోరాటాలు నిర్వహించారని వృత్తి సంఘాలను నిర్మించడంలో కీలక భూమిక పోషించి పోరాటాలు నిర్వహించిన వారని వారు ఉమ్మడి జిల్లాలో మూడు పర్యాయములు శాసనసభ్యునిగా రెండు పర్యాయములు పార్లమెంట్ సభ్యునిగా ప్రజలకు సేవలు అందించిన నాయకుడని వారి యొక్క త్యాగాలు వేల కట్టలేమని ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమానికి సిపిఐ మండల కార్యదర్శి కల్లేపల్లి మహేందర్, జిల్లా సమితి సభ్యులు బబ్బురి శ్రీధర్, మండల సహాయ కార్యదర్శి పేర బోయిన మహేందర్, మున్సిపల్ మాజీ కోఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, పట్టణ కార్యదర్శి గోపగాని రాజు, మహిళా సమాఖ్య మండల కార్యదర్శి ఆరె పుష్ప, మండల కార్యవర్గ సభ్యులు పేర బోయిన బంగారు, గీతా కార్మికులు గంధమల్ల బాలయ్య, ఆరే లక్ష్మయ్య, గడ్డమీది రాజాలు, కొమ్మగాని నరసింహ, దూశెట్టి బాలరాజ్ తదితరులు పాల్గొని పూలమా లలు వేశారు.



**ప్రజాపక్షం/మోటకొండూరు :** తెలంగాణ సాయుధ పోరాటాల యోధుడు మాజీ ఎంపి కామ్రేడ్ బొమ్మగాని ధర్మం భిక్షం 103వ జయంతి మోటకొండూర్ మండల కేంద్రంలో గీతా పనివారల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బోలగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో ధర్మం భిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం బోలగాని సత్యనారాయణ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి దేశ స్థాయిలో గీత కార్మికుల హక్కుల కోసం పోరాటం చేసి తాడు చెట్టు మీది నుండి ప్రమాద వశాత్తు పడిన కార్మికునికి ఎక్స్‌గ్రేషియా, 50 సంవత్సరాలకే పెన్షన్ నీరా పారిశ్రమ ఏర్పాటు చేయాలని, తాటి వనం పెంచడానికి ఐదు ఎకరాల భూమి కేటా యించాలని పార్లమెంటులో బిల్లు పెట్టించి అమలు చేయించిన నాయకుడు ధర్మా భిక్షం అని కోనియాడారు. ఈ కార్యక్రమంలో గీతా పనివార సంఘం జిల్లా ఉపాధ్య క్షులు గాదగాని మాణిక్యం, గీతా పనివార సంఘం నాయకులు బోలగానిల లక్ష్మీ నారాయణ, గడ్డం అంజయ్య, వంగాల మల్లేష్, గడ్డం రమేష్, సీసా ఇస్తారి, గడ్డం జహంగీర్, గడ్డం శీను, ఎరుకలి చంద్రయ్య, తాళ్లపల్లి వెంకటయ్య, వంగాల మల్లేష్, గాజుల స్వామి, సీసా రాములు బోలగాని రాములు, కొరటికంటి సిద్ధయ్య తదిత రులు పాల్గొన్నారు.

**ప్రజాపక్షం/బొమ్మలరామారం :** బొమ్మలరామారం సిపిఐ పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపిబొమ్మగాని ధర్మ బిక్షం 103వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహిం



చారు. ఈ సందర్భంగా ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పిం చారు. ఈ సందర్భంగా సిపిఐ మండల కార్యదర్శి అన్నేమైన వెంకటేశం మాట్లా డుతూ ధర్మ బిక్షం సేవలు మరువ లేనివని, పార్లమెంటు సభ్యులుగా ఉమ్మడి నల్ల గొండ జిల్లాలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించారన్నారు. ఈ కార్యక్ర మంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షులు వడ్లకొండ భారతమ్మ, ఏఐటియుసి మండల అధ్యక్షులు పల్లపు మల్లేష్, వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు ఏడజేర్ల సాయిలు, బిసి హక్కుల సాధన సమితి మండల అధ్యక్షులు కైరంకొండ ఆనంద్, వ్యవసాయ కార్మిక ప్రధాన కార్యదర్శి బుడుమ సంధ్య రాణి, గుజ్జ మాదేవి పాల్గొ న్నారు.

**ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి:** స్వాతంత్ర్య సమరయోధులు మాజీ పార్లమెంట్ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ 103వ జయంతి సందర్భంగా శనివారం



పోచంపల్లి పట్టణ కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు. ఆయన త్యాగాలను స్మరిస్తూ ఆశయాలను నెరవేర్చాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్య క్షులు గునిగంటి మల్లేష్ గౌడ్, గౌడ సంఘం నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేష్ గౌడ్, తండా వెంకటేష్ గౌడ్, మక్తాల పోచయ్య గౌడ్, కందె యాదయ్య గౌడ్, చెరుకు అంజయ్య గౌడ్, బండి యాదగిరి గౌడ్, కొయ్యడ నర సింహ గౌడ్, సార బాలయ్య గౌడ్, చెరుకు మల్లేశం గౌడ్, తంతారపల్లి శ్రీనివాస్ గౌడ్, కట్కూరి పాండు గౌడ్, వేముల సుమన్ గౌడ్, తండ కిషన్ గౌడ్, కొంద యాదయ్య, తండా నరసింహ గౌడ్, తంతరపల్లి శంకర్ గౌడ్, ఆకుల రాఘవేంద్ర గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మెనూను తప్పక అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్




**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్:** ప్రభుత్వ రెసిడెన్సీ యల్ హాస్టల్‌లో విద్యార్థులకు మెనూను తప్పకా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. శనివారం ఐడిఓసి సమావేశ మంది రంలో అదనపు కలెక్టర్ పి రాంబాబుతో కలిసి జిల్లా లోని సంక్షేమ హాస్టల్ వార్డెన్లు, ప్రిన్సిపల్స్, ప్రధానోపా ధ్యాయులు, కెజిబివి ప్రత్యేక అధికారులు, మోడల్ స్కూల్, ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. కామన్ మెనూ, పదవ తరగతి విద్యార్థులకు అమలు చేస్తున్న షెడ్యూల్, హాస్టల్ మైనర్ రిపేర్లపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల న్నారు. ప్రభుత్వం కొత్తగా పెట్టిన డైట్ మెనూను తప్పకా పాటించాలన్నారు. ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం, రాత్రికి డిన్నర్ లో ప్రభుత్వం ఇచ్చిన మార్గాల ప్రకారం ముందుకు సాగాలన్నారు. ఏ రోజు కావాల్సిన కూరగాయలు, పాలు ఆ రోజు కొను గోలు చేసి వాటిని శుభ్రమైన ప్రదేశాల్లో నిల్వ చేయాల న్నారు. బియ్యం, పప్పు, ఇతర వస్తువులను అధికా రులు దగ్గరుండి శుభ్రం చేయించాలన్నారు. బియ్యాన్ని వెలుతూరు ప్రసరించే ప్రదేశాల్లో గోడలకు దూరంగా నిల్వ చేయాలన్నారు. ఎంఎల్ఎస్ స్టాక్ పాయింట్ నుండి పరిశుభ్రమైన బియ్యాన్ని తూకం చేసుకోని సంబంధిత పత్రాలపై సంతకాలు చేసి తీసుకోవాల న్నారు. అక్కడ సమస్యలు తలెత్తితే సివిల్ సప్లై జిల్లా మేనేజర్‌ను సంప్రదించాలన్నారు. 350 నుండి 400 విద్యార్థులు ఉండే హాస్టల్‌లకు మిషన్ భగీరథ నీరు అందేలా చూడాలన్నారు. ఫ్యాన్లు, లైట్లు ప్రతి గదిలో ఉండేలా ఏర్పాటు చేయాలన్నారు. రాబోయే పదవ తర గతి ఫలితాల్లో జిల్లాను నూరుశాతం ఉత్తీర్ణత అయ్యేలా చూడాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారి బిఎస్ లత, సంక్షేమ అధికారులు శంకర్, అన సూర్య, ప్రసాద్, జగదీష్ రెడ్డి, డిఇ రమేష్ పాల్గొ న్నారు.

# సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ సేవలు అభినందనీయం

సూర్యాపేట డిఎస్‌పి రవి



**ప్రజాపక్షం/చివ్వెంల:** సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఆధ్య ర్యంలో పెద్దగట్టు జాతరలో విధులు నిర్వహిస్తున్న పోలీసులకు భోజన వసతి కల్పించడం అభినందనీయమని సూర్యాపేట డిఎ స్‌పి రవి అన్నారు. శనివారం దురాజ్‌పల్లి చౌరస్తాలో జాతర నిర్వ హిస్తున్న పోలీసులకు ఏర్పాటు చేసిన భోజన వసతిని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు రోజుల పాటు పోలీసులకు భోజన వసతి కల్పించడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుధాకర్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఎండి మీలా మహాదేవ్, పోలీసులు పాల్గొ న్నారు.

# జాతరకు దారి చూపడమే పోలీసుల ముఖ్యవిధి

జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్





**ప్రజాపక్షం/చివ్వెంల:** శ్రీ లింగమంతులస్వామి(పెద్దగట్టు) జాత రకు తరలి వచ్చే భక్తులకు దారిచూపించడమే పోలీసుల ముఖ్య విధి అని జిల్లా ఎస్‌పి సన్ ప్రీత్ సింగ్ అన్నారు. శనివారం దురా జ్‌పల్లి పెద్దగట్టు వద్ద బందోబస్తు విధులు నిర్వహించేందుకు వచ్చిన పోలీస్ సిబ్బందికి విధుల నిర్వహణపై అదనపు ఎస్‌పి నాగేశ్వర్ రావుతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసులు బాధ్యతగా సహనంతో విధులు నిర్వహించి జాతరను విజయవంతం చేయాలన్నారు. జాతరకు వచ్చే భక్తులకు ఏలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. విధులు నిర్వహించే సిబ్బందికి మంచి భోజనం, వసతి కల్పించడం జరిగిందన్నారు. గట్టు ప్రాంగణం, 65 జాతీయ రహదారి పక్కన ఉన్నందున ఏలాంటి ప్రమాదాలు జర గకుండా చూడాలన్నారు. జాతరలో బందోబస్తు నిర్వహించే దుకు నల్లగొండ, వికారాబాద్, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, నాగార్ కర్నూల్, నారాయణపేట, వనపర్తి, జోగులాంబ గద్వాల, ఖమ్మం, మహబూబాబాద్, కొత్తగూడెం జిల్లాల నుండి విధులు నిర్వహించేందుకు సిబ్బంది వచ్చినట్లు తెలిపారు. జాతర బందో బస్తుకు ఇద్దరు ఎఎస్‌పిలు, 10 మంది డిఎస్‌పిలు, 35 మంది సిఐలు, 148 మంది ఎస్ఐలు, 400 మంది ఎఎస్ఐ, హెడ్ కాని స్టేబుల్, మహిళ సిబ్బంది 200, షీటీం బృందం, మఫ్టీ సిబ్బంది, సిసిఎస్, టెక్నికల్ టీం, డాగ్ స్క్వాడ్, రోప్ టీం, పోలీస్ కళాబృం దాలు, వాలంటీలు, సెక్యూరిటీ కమ్యూనికేషన్ సిబ్బంది జాత రలో విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా మహిళల భద్రత కోసం 50 మందితో షీటీం బృందాలు ఏర్పాటు చేశామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్‌పి జనార్ధన్ రెడ్డి, డిఎస్‌పిలు రవి, శ్రీధర్ రెడ్డి, మట్టయ్య, నర్సింహాచారి, సిఐలు రాజశేఖర్, ఎస్ఐ మహేశ్వర్ పాల్గొన్నారు.